తిరుపతి కలెక్టర్‌గా ఎస్ హెచ్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా కలెక్టర్గా ఎస్ హెచ్ ప్రవీణ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న లక్ష్మీ షాను బదిలీ చేసి ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన విషయం విదితమే. అందులో భాగంగా ఆయన మంగళవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. కొత్త కలెక్టర్‌గా ముగ్గురు పేర్లు ఎన్నికల కమిషన్కు ప్రతిపాదించడంతో, అందులో నుంచి ప్రవీణ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్‌గా ఎంపిక చేశారు. శుక్రవారం ఆయన విధుల్లో చేరనున్నారు.

175 సీట్లు ఇచ్చేందుకు... సిద్ధమా..!

వలంటీర్ల వ్యవస్థపైనే తొలి సంతకం
టిప్పర్ డ్రైవర్లకూ 'వాహనమిత్ర'
'సిద్ధం' సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, నాయుడుపేట, శ్రీకాళహస్తి

మేలో జరగబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి 175కు 175 అసెంబ్లీ సీట్లు తప్పకుండా గెలుస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తూ తొలి సంతకం చేస్తామన్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో ఎంఎల్ఎ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగింది. తిరుపతి జిల్లా నలుమూలల నుంచి భారీగా జన సమీకరణ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో పెద్దఎత్తున తరలించారు. జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు. అవ్వతాతలకు ఇంటికే పింఛన్, అక్కచెల్లెమ్మలకు బ్యాంకు రుణాలు, పేదవారికి ఇళ్లస్థలాలు ఇచ్చామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంట్లో వైఎస్ఆర్‌సిపి నాయకులను తమ సొంత ఇంటివాళ్లలా చూస్తున్నారని, ఆ అభిమానమే అఖండ విజయంతో గెలిపిస్తుందన్నారు. దుష్ట చతుష్టయాన్ని ఓడించేందుకు మీరంతా సిద్ధమా? అని గర్జించే గొంతుకతో ప్రశ్నించారు.

టిప్పర్ డ్రైవర్లకూ 'వాహనమిత్ర'

డ్రైవర్లన్నా, దళితులన్నా ప్రతిపక్ష నేత చంద్రబాబుకు చిన్న చూపని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. అందుకే శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దళితుడైన టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులను నిలబెడితే చంద్రబాబు ఓర్వలేక వేలిముద్రగాడంటూ పరుషంగా మాట్లాడాడనీ, దళిత జాతిని కించపరిచేలా వ్యవహరించాడని మండిపడ్డారు. వాస్తవానికి వీరాంజనేయులు చంద్రబాబు కన్నా ఎక్కువే చదివారనీ, రాష్ట్రంలోని డ్రైవర్లందరి ప్రతినిధిగా వైసీపీ తరపున టెక్కెట్టు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. డ్రైవర్లతో ముఖాముఖిలో భాగంగా టిప్పర్ డ్రైవర్లకు 'వాహనమిత్ర' ఇస్తానని ఎన్నికల హామీగా ప్రకటించారు. తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామం వద్ద ఏర్పాటు చేసిన డ్రైవర్ల సదస్సులో ప్రసంగించారు. స్వయం ఉపాధికారులుగా తమ సొంత కాళ్లపై నిలబడి కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవరన్నలకు అండగా నిలబడుతున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,93,655 మంది వివిధ రంగాల్లో పొట్ట పోసుకుంటున్న డ్రైవరన్నలకు వాహన మిత్ర పథకం కింద ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఐదేళ్లకు గాను అక్షరాలా 12 కోట్లా 96 లక్షలు సాయం అందించామని చెప్పుకొచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 18 వేల మంది డ్రైవర్ కుటుంబాలకు రూ.61 కోట్లు అందజేశామని తెలిపారు.

జిల్లాలో ముగిసిన సిద్ధం రోడ్డు షో

'మేమంతా సిద్ధం' యాత్ర ఎనిమిదో రోజు గురువారం రేణిగుంట మండలం గురవరాజుపల్లి నుంచి బయల్దేరారు. మల్లవరం, ఏర్పేడు, పనగల్లు, శ్రీకాళహస్తి బైపాస్ మీదుగా చిన్నసింగమల సమీపానికి చేరుకున్నారు. మార్గమధ్యంలో శనకాయ చెట్లు పెరుకుతున్న కూలీలతో సంభాషించి వారు అందించిన శనక్కాయ పప్పులను తిన్నారు. వృద్ధులను, చిన్నారులను పలకరించి ముద్దాడారు. తొట్టంబేడు మండలం చిన్నసంగమల సమీపంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో ముఖాముఖి నిర్వహించారు. నాయుడుపేట సభ అనంతరం ఓజిలిక్రాస్, బుదనం, గూడూరు బైపాస్, మనుబోలు, నెల్లూరు బైపాస్ మీదుగా చింతారెడ్డిపాలెం వద్ద రాత్రి బసకు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామ పంచాయతీ నేషనల్ హైవే వద్ద ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వందల ద్విచక్రవాహనాలతో, భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఎంపిపి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ, జెవివి నేతలు

రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశ భవిష్యత్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశ భవిష్యత్ బాగుంటుందని ఎస్వీయూ ఆర్ట్స్ కాలేజీ డీన్ ప్రొఫెసర్ మురళీధర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం లో "భారత రాజ్యాంగం విశిష్టత" అంశం పై సదస్సు నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి సదస్సును ప్రారంభించారు. సదస్సుకు ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షులు నరేంద్ర అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ మురళీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం మన పూర్వ నాయకుల శ్రమ వల్ల భారత రాజ్యాంగం ఏర్పడిందని, రాజ్యాంగం ముందు మాటగా పీఠకలో రాజ్యాంగ మౌలిక సూత్రాలు పొందుపరిచారని, అవే రాజ్యాంగ యొక్క గొప్ప విశిష్టత అని వారు అన్నారు. నేటి తరం విద్యార్థి, యువత కచ్చితంగా రాజ్యాంగం చదవాలని, దేశాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఆల్ ఇండియా రేడియో కోర్డినేటర్ ఆకుల మల్లేశ్వర రావు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అలజడి లాంటిదని, ఆ అలజడి బడుగుబలహీన వర్గాల అభ్యునతి కొరకు జీవితాన్ని త్యాగం చేసి రాజ్యాంగం రూపొందించడంలో కఠోర శ్రమ దాగి ఉందన్నారు. అలాంటి రాజ్యాంగంను కాపాడుకోవడమే నేటితరం విద్యార్థుల తక్షణ కర్తవ్యం అని, అదే అంబేద్కర్ కి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామాంజినేయులు మాట్లాడుతూ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు గొప్ప అవకాశాలు కల్గిన వారని, వారు దేశం కోసం చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, యువత దేశం కోసం, దర్మం కోసం, న్యాయం కోసం నిలవాలన్నారు. భారత రాజ్యాంగంను చదివి మన హక్కులు, భాధ్యతలు తెలుసుకొని ఉన్నత అవకాశాలు సష్టించి దేశాన్ని నడిపే రథ చక్రాలు కావాలని చెప్పారు. జెవివి జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగం విలువలు రోజు రోజుకి కనుమరుగయ్యే పరిస్థితులలో సవాళ్లు ఎదుర్కొంటున్నామని, అలాంటి పరిస్థితిలో మనం రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, మౌళిక స్వభావాన్ని కాపాడుకుంటేనే దేశంలోని అందరికీ న్యాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాధవ్ కష్ణ, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రవి, అధ్యక్షులు అక్బర్, యూనివర్సిటీ కార్యదర్శి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, తేజ, గర్ల్స్ కన్వీనర్ హరిత, యూనివర్సిటీ నాయకులు భార్గవ్, సుస్మిత, సాయి, శివ పాల్గొన్నారు.

ఏం చేశారని 'సిద్ధం' సభలు : బొజ్జల సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

ఏం అభివద్ధి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలు నిర్వహిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక శ్రీకాళహస్తి ప్రాంతంలో కనీసం ఒక్క అభివద్ధి పనీ జరగలేదన్నారు. ఇపుడు ఏ మొహం పెట్టుకుని జగన్ ఓట్లు అడగటానికి ఈ ప్రాంతానికి వచ్చారన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఇక్కడి పరిశ్రమల నిర్వాహకుల నుంచి వారి ఆదాయంలో 40శాతం కమీషన్ల రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. ఈయన ముక్కంటి ఆలయం నుంచి ప్రతి నెలా రూ.2 నుంచి రూ.3కోట్లు మామూళ్లు తీసుకుంటున్నారన్నారు. రాజీవ్ నగర్ లో సుమారు 2వేల ప్లాట్లు కబ్జా చేసి సొమ్ము చేసుకున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసి రూ.కోట్లు సంపాదించారన్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి చేసిన ఈ అక్రమాలపై ముఖ్యమంత్రి జగన్ జోక్యం చేసుకుని విచారణ జరపాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి డిమాండు చేశారు. బియ్యపు మధు మరోసారి గెలిస్తే శ్రీకాళహస్తిలో ప్రజల ఆస్తులు ఒక్కటీ మిగలనివ్వరన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, మిన్నల రవి, రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని 4, 5, 6 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై కత్తితో దాడికి యత్నం

శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై ఓ వ్యక్తి కత్తితో దాడికి యత్నించిన సంఘటన గురువారం పట్టణంలో చోటు చేసుకుంది. టీడీపీ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గురువారం ఉదయం ఐదవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మహేష్ కుమార్ (35) అక్కడకు వచ్చి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో సెల్ఫీ ఫోటో తీసుకోవాలని అక్కడే ఉన్న టీడీపీ నేతలను కోరాడు. ఇందుకు వారు అంగీకరించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డితో సెల్ఫీ తీసుకుంటుండగా తన జేబులో దాచుకున్న కత్తిని మహేష్ కుమార్ బయటకు తీశాడు. ఇది గమనించిన టీడీపీ కార్యకర్తలు వెంటనే ఆ కత్తిని లాక్కున్నారు. అదేవిధంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై దాడి చేయకుండా అడ్డుకున్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు అతనిని శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులకు అప్పగించారు. మహేష్ కుమార్ ను వారు విచారించగా అతనది చంద్రగిరి అనీ, తిరుమల ఆర్టీసీ డిపోలో మెకానిక్ గా పని చేస్తున్నట్లు తేలింది. తాగుడుకు బానిసై భార్య, పిల్లలను వేధించే వాడనీ, ఈ వేధింపులకు తాళలేక మహేష్ కుమార్ భార్య మీనాకుమారి కొంతకాలం కిందట తన పుట్టినిల్లు అయిన శ్రీకాళహస్తికి వచ్చేసింది. దీంతో మహేష్ కుమార్ కూడా ఇక్కడకు వచ్చేశాడు. భార్య వద్దనే ఉంటూ అతడు విధులకు వెళుతున్నాడు. ఇపుడు విధులకు డుమ్మా కొట్టి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వద్దకు కత్తితో వెళ్లి ఆ పార్టీ నేతలకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన శ్రీకాళహస్తిలో సంచలనం కలిగించింది. కత్తితో దాడికి యత్నించిన మహేష్ కుమార్ వైసీపీ కార్యకర్తని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మీడియాకు తెలియచేశారు. మహేష్ కుమార్ ప్రస్తుతం టూ టౌన్ పోలీసుల అదుపులో ఉన్నాడు. కత్తితో తిరుగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేసినట్లుగా మహేష్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ రారాజు తెలిపారు.

దాడికి యత్నించిన మహేష్‌కుమార్

సప్తవర్ణశోభితంగా పుష్పయాగం

ప్రజాశక్తి రామచంద్రపురం(చంద్రగిరి)

మండలంలోని శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి అనంతరం వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పుష్పయాగానికి 3 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వారి విధులను అప్రమత్తంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తూ.చా తప్పకుండా నిర్వర్తించాలని ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి వారి బాధ్యతలపై, నామినేషన్ల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు ఎంతో బాధ్యతగా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎన్నికల విధులు గతంలో నిర్వర్తించిన అనుభవం ఉన్నా ప్రతిసారి కొత్తగా ఎన్నికలను చూడాలని, రిటర్నింగ్ అధికారి హ్యాండ్ బుక్ ఎన్నికల మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, తదనగుణంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని, ఎన్నికల నిర్వహణ ఒక టీం వర్క్ అని, పూర్తి సమన్వయంతో విధులు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 18న సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉంటుందని ఆ కాపీని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో, ఏఆర్ఓ, గ్రామపంచాయతీ, వార్డు సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓ లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి అదితి సింగ్, కిరణ్ కుమార్, నిశాంత్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర సమీక్ష

తిరుపతి ఎంపీ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న ఆరు యస్సీ రిజర్వుడు స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు మాలలకే కేటాయించడం పట్ల, పలు మాదిగ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. గురువారం నగరంలోని ఓ ప్రయివేటు హొటల్లో నిర్వహిస్తున్న తిరుపతి పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల మేనేజ్మెంట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని బిజెపి నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహ కుడు అరుణ్ సింగ్ విచ్చేశారు. విషయం తెలుసుకున్న మాదిగ సంఘాల నాయకులు హొటల్ వద్దకు చేరుకుని, ప్లకార్డ్స్ చేతపట్టి పెద్ద యెత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ మహాజన సంఘం నేత కరాటపు సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న 4అసెంబ్లీ , 2 పార్లమెంట్ స్థానాలు యస్సీ రిజర్వుడు గా, ఉన్నాయని అయితే అన్ని రాజకీయ పార్టీలు 6 స్థానాలను కేవలం మాలల కే కేటాయించడం దారుణమని అవేదన వ్యక్తం చేశారు. అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో యస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు మేలు చేస్తాం అని చెప్పిన బిజెపి, రెండు సార్లు కేంద్రంలో అధికారాన్ని చేపట్టి, మాదిగలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాగా తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గంలో మూడు లక్షల పై చిలుకు ఓటర్లు కలిగిఉన్న మాదిగలకు బిజెపి సైతం ఒక్క సీటు కూడా కేటాయించడం దారుణమన్నారు. బిజెపి ఎన్నికల పరిశీలకుడు అరుణ్ సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ మహాజన సంఘం, ఏపి యం ఆర్ పియస్ నాయకులు మణి, లోకనాథం, టియస్ మణి, సంతానం, ఆదే య్య, ఉదయ్ పాల్గొన్నారు.

బిజెపి సమావేశం జరుగుతున్న హోటల్ వద్ద నిరసన

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుమల :

భువనేశ్వర్‌కు చెందిన బల్భద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఆ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీ ఉగాది ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

9న తిరుచానూరులో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీకష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనం, కుంకుమార్చన, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

విద్యార్థులు ఉన్నతాలోచనలతో ముందుకెళ్లాలి

శ్రీరామలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

పోటీ ప్రపంచంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉన్నత ఆలోచనలతో విద్యార్థులు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని బెంగళూరుకు చెందిన హెక్సావేర్ టెక్నాలజీస్ హెడ్ ఆఫ్ క్యాంపస్ రిక్రూట్మెంట్ సౌగత సేన్ పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ' తరంగ్-2024 ' పేరుతో కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సౌగత సేన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నూతన టెక్నాలజీలు అందుబాటులోకి రానున్నాయని, దీన్ని మానవ అవసరాల మేరకు ఉపయోగించుకుంటూ భవిష్యత్ తరాలకు అవసరమయ్యే గొప్ప ఉపయుక్తాలను తయారుచేయాలని కోరారు. ఉన్నత ఆలోచనలతో ఉన్న విద్యార్థులకు నూతన టెక్నాలజీ మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పిస్తూనే వాటిపై ప్రయోగాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను కళాశాలలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇటువంటి కొత్త ఆలోచనలను అమలు చేస్తున్న శ్రీరామకు ఇటీవల "నాక్" ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందన్నారు. విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న ల్యాబ్లను వినియోగించుకుని వారి భవిష్యత్తుకు ఉన్నత బాటలు వేసుకోవాలని కోరారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కల్చరల్ డాన్స్ ప్రోగ్రాంలో సినీ ప్లే బ్యాక్ సింగర్స్ అరుణ్ కౌండిన్య, సాయి శిల్పలు విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా పాటలు పాడి ఉత్తేజపరిచారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, అధ్యాపక బందాలకు ముఖ్యఅతిథిగా హాజరైన సౌగత సేన్ ట్రోఫీలను, ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా సౌగత సేన్ ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. త్రివిక్రమ్ పాల్గొన్నారు.

'జీవనప్రగతి సాధనే మెట్లోత్సవం అంతరార్థం'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ చెప్పారు. శ్రీ తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా జరిగింది. ఆంధ్ర, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల నుంచి దాదాపు రెండువేల మందికి పైగా కళాకారులు భజనలు చేసుకుంటూ స్వామివారిని దర్శించుకుంటారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు.

నేడు ఘనంగా

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని బైరాగి పట్టెడలో బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు బాబు జగజ్జీవన్ రామ్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా పనిచేసి దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి అన్నారు. శుక్రవారం పార్కు వద్ద బాబు జగజ్జీవన్ రామ్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి అరుంధతి ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందించి వారిని ప్రోత్సహిస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు రాజు, మాసారపు గోపి, జాయింట్ సెక్రెటరీ గంగులయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారుమంచి మధు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ సభను

జయప్రదం చేయండి: రామకృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 8న గుంటూరులో నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం యర్రావారిపాళ్యం మండలంలోని అనుబంధ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రవి, ఎంఎస్‌పీ తిరుపతి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, రాజేంద్ర, అంజి, ఓబులేసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేతలపై పెట్టిన

కేసులు ఎత్తివేయండి: జనసేన

ప్రజాశక్తి-గూడూరుటౌన్: జనసేన నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ పార్టీ కృష్ణ పెన్నా మహిళ రీజనల్ కోఆర్డినేటర్ నాగరత్న యాదవ్ పోలీసులను కోరారు. గురువారం గూడూరు రెండో పట్టణ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లరాయి అక్రమాలపై ప్రశ్నించినందుకు జనసేన నాయకులపై కేసులు బనాయించడం దారుణమన్నారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని, అలా కాని పక్షంలో న్యాయపోరాటం చేయబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు కొండాపురం కస్తూరి, ప్రసన్న, నందిని తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-గూడూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ నేతలు గురువారం పరిశీలించారు. పట్టణంలోని వార్డు సచివాలయాల వద్ద లబ్ధిదారులకు అందజేస్తున్న పింఛన్ పంపిణీని పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు ఇజ్రాయిల్ కుమార్, రహీం, వెంకటేష్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-కోట: మండలంలోని మూడు సచివాలయాలకు చెందిన 23మంది వలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు.

శ్మశాన వాటికకు గ్యాలరీ ఏర్పాటుకు సాయం

ప్రజాశక్తి-కోట: కోటలో నిర్మాణంలో వున్న శ్మశాన వాటిక స్వర్గధామంలో దహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు అనువుగా ఉండే గ్యాలరీ ఏర్పాటుకు దాత సాయం అందించారు. శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ తన తండ్రి పసుపులేటి మనోహర్ 14 వ వర్ధంతి సందర్భంగా పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.2లక్షలకు పైగా నిధులను ఖర్చు చేసి గ్యాలరీని అందుబాటులోకి తీసుకోచ్చారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని అప్పలరాజు కండ్రిగలో సర్పంచ్ గీతప్రతాప్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ ఇలంగోరెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. పద్దు రాజు, జయచంద్ర నాయుడు, సర్పంచ్ దిలీప్‌కుమార్, గవాస్కర్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు.

'ఆదిమూలంను ఓడిస్తాం'

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: టీడీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలంను కొనసాగిస్తే ఎన్నికల్లో ఓడించి తీరుతామని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గురువారం నారాయణవనంలోని ఓ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం అభ్యర్థిత్వం పట్ల వ్యతిరేకిస్తూ సమావేశంలో ఆగ్రహావేశాలతో రగిలిపోయారు. తమ మనోభావాలతో సంబంధం లేకుండా ఐదేళ్లపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆదిమూలం కొనసాగి తిరిగి మళ్లీ టీడీపీ తరపున అభ్యర్థిగా ప్రకటిండానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదిమూలం తప్ప కొత్త వ్యక్తి ఎవరైనా గెలిపించుకుంటామని ముక్తకంఠంతో గళం విప్పారు. సమావేశంలో నాయకులు శివకుమార్ నాయుడు, వినాయక, శివయ్య, గిరిబాబు, మునుస్వామి యాదవ్, దొరబాబునాయుడు, వెంకటేష్ యాదవ్, సురేష్ చౌదరి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్ నిర్వహణ

సక్రమంగా చేపట్టాలి: ఎంఈవో

ప్రజాశక్తి-కోట: విద్యార్థులకు వడ్డించే మిడ్ డే మిల్స్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఎంఈవో మస్తానయ్య అన్నారు. గురువారం కోట మండలంలోని కొత్తపాలెంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి తదనంతరం మిడ్ డే మిల్స్ నిర్వహణ సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా పిల్లల అభ్యసన శక్తి సామర్థ్యాలును ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటయ్య ఉన్నారు.

నవోదయ ఫలితాల్లో

విశ్వం విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ స్థాయిలో 2024-2025 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో 39మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు.

టయోటా కిర్లోస్కర్ క్రూయిజర్ ట్రైజర్ విడుదల

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: టయోటా కిర్లోస్కర్ మోటార్ సరికొత్త టయోటా అర్బన్ క్రూయిజర్ ట్రైజర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎండి, సీఈఓ మసకాజు యోషిమురా మాట్లాడుతూ సరికొత్త టొయోటా అర్బన్ క్రూయిజర్ ట్రైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు, సాంకేతికతలను కలిగి ఉందన్నారు. అర్బన్ క్రూయిజర్ ట్రైజర్ 1.0లీటరు టర్బో, 1.2ఎల్ పెట్రోల్, ఈ- సిఎన్జిలతో అందుబాటులో ఉందన్నారు. టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. జాతీయ ప్రాధాన్యతలకు సహకారం అందించడం, అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేయడం, కార్బన్ లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టామన్నారు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో కూడిన భద్రతా ఫీచర్లు, హిల్ హోల్డ్ అసిస్ట్‌తో వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ఇతర అధునాతన ఫీచర్లతో పాటు రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ సౌకర్యం కలదన్నారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తదాషి అసజుమా, బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిఆర్ స్కాంపై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలి

- మేయర్‌ను డమ్మీ చేసి అంతా తానయ్యాడు..
- జనసేన నేత కల్పన ధ్వజం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: టిడిఆర్ బాండ్లపై అభినయ్‌రెడ్డి బహిరంగ చర్చకు రావాలని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కల్పన డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి మంత్రం జగన్ జపిస్తే తిరుపతిలో అభినయ్‌రెడ్డి జపిస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్‌గా ఉన్న ఆయన ప్రస్తుత మేయర్‌ను డమ్మీ చేసి అంతా తానై చక్రం తిప్పుతున్నారని విమర్శించారు. మాస్టర్ బ్లాస్టర్ రోడ్లు పేరిట రూ.2వేల కోట్ల స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. 17 మాస్టర్ ప్లాన్ రోడ్లు వల్ల 1121మంది భూమి కోల్పోయారన్నారు. వీరిలో 868మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు పొందేందుకు అర్హులుగా తేల్చారు, వారిలో 373మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు ఇచ్చారన్నారు. ఇంకా 495మందికి టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదని తెలిపారు. ఇచ్చిన 373మందికి రూ.4వేల కోట్లు ఇచ్చారు, అందులో రూ.2వేల కోట్లు స్కాంకు అభినయ్ రెడ్డి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులకు లబ్ధి చేకూరేలా రోడ్లు వేశారన్నారు. తమ అవినీతికి రిజిస్ట్రేషన్ శాఖను అభినయ్ వాడుకున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు వెళ్ళే ప్రాంతాల్ని కమర్షియల్ ఏరియాగా చూపి స్కాంకు పాల్పడ్డారని విమర్శించారు. దీనిపై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

'క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవాలి'

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్థానిక లక్ష్మీనరసింహ హైస్కూల్‌లో గురువారం 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవచుకుంటే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. అలాగే సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, వెంకటేష్, పురుషోత్తం, హెచ్ఎం మహేశ్వర రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోండి: రాజా రఘువీర్

ప్రజాశక్తి-పిచ్చాటూరు: రేషన్ బియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని రామగిరి, అప్పంబట్టు, అడవి కండ్రిగ గ్రామాల్లో రేషన్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100కేజీలకు ఒక కేజీ తెల్లటి రకమైన బియ్యం కలుపుతున్నారని వచ్చిన ఆపోహపై ఆయన స్పందించారు. ఉన్న ఐరన్ బీ కాంప్లెక్స్ వంటి పోషకాలు ఉంటాయని, బాలింతలు, పిల్లలు, వృద్ధులకు మంచి పౌష్టికమైన ఆహారం అవుతుందని స్పష్టం చేశారు. అన్నం వండే సమయంలో సరిపడా నీళ్ల కలుపుకొని వండిస్తే బాగుంటాయని సూచించారు. కార్యక్రమంలో సిఎస్డిటి జయరాజ్, డిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ పెవిలియన్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఎస్వీ వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థులు, నారాయణాద్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సునంద కుమార్ రెడ్డి అందించిన సహాయంతో నిర్మించిన నారాయణాద్రి పెవిలియన్ ఆర్చ్‌ను గురువారం ప్రారంభించారు. సుమారు రూ. 15లక్షలతో నిర్మించి ఎస్వీ వైద్య కళాశాలకు వితరణ చేశారు. ఈ ఆర్చ్ నిర్మాణం డాక్టర్ తులసీరామ్, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, ఎస్ వి వైద్య కళాశాల , డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ పెవిలియన్, భాను (ఏపీ ఎస్ఎంఐడిఎస్సి) వారి కృషితో నిర్మించబడిన ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ అని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు.

సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి-క్యాంపస్: పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్లో భాగంగా సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌లో విజేతలుగా నిలిచిన శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. మార్చి 28నుంచి ఏప్రిల్ 1 వరకూ ఈ ఫెస్టివల్ జరిగింది. మహిళా వర్సిటీ నుంచి పాల్గొన్న మెహందీకి సంబంధించి మొదటి బహుమతి బిఫార్మసీకి చెందిన డి.జ్యోత్స్నకు లభించగా, డిబేట్లో మూడవ బహుమతి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కి చెందిన ప్రగతి జైస్వాల్, ఎంసీఏ డిపార్ట్మెంట్ చెందిన యమునశ్రీకి లభించింది. న్యాయ విభాగానికి చెందిన బి.హేమలత రంగోలిలో పాల్గొన్నారని కల్చరల్ కో-ఆర్డినేటర్ ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను విసి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఎన్ రజిని, డీన్ వాణి అభినందించారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

టిడిపి అభ్యర్థి మురళీమోహన్ సవాల్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గంలో తెలుగుదేశం పాలన, వైసిపి పాలనలో చేసిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని టిడిపి పూతలపట్టు నియోజవర్గ అభ్యర్థి మురళీమోహన్ వైసిపి నాయకులకు సవాలు విసిరారు. వైసిపి పాలనలో అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయని జగన్ ప్రజల సంకల్ప యాత్రలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. కేవలం ఎన్నికల్లో ప్రయోజనం కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్ పథకాన్ని రూ.35 నుండీ ప్రారంభించి రెండు వేల వరకు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వైసిపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించనున్నట్లు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు ప్రసాద్, బిజెపి జిల్లా నాయకులు అట్లూరి శ్రీనివాసులు, నాయకులు చిట్టిబాబు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన వైస్ ఎంపీపీ

- టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు వైసీపీకి చెందిన వైస్ ఎంపీపీ అసనాపురం సునీత, ఆమె భర్త దామోదరం, నాయకులు గురువారం ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పులివర్తి నాని సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ముందుగా భాకరాపేట ఘాట్ సమీపంలోని ఊర్జా రిసార్ట్ నుండి భాకరాపేట బస్టాండు వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం వైస్ ఎంపీపీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పులివర్తినాని మాట్లాడారు. ఈ దఫా టీడీపీ అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి, ఆర్‌వీ.రమణా రెడ్డి, సంద్ర మోహన రెడ్డి, మునస్వామి నాయుడు, అరికెల రామకృష్ణారెడ్డి, కుమారస్వామి రెడ్డి, గూడూరు సుబ్రమణ్యం, కండక్టర్ నాగిరెడ్డి, మౌలాలి, కాదర్‌వల్లి, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): మంగళం పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని గురువారం టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పలువురు టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పిన పులివర్తి నాని సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో రణధీరపురం పంచాయతీ 14వ వార్డు సభ్యురాలు నాగమణి, రామకృష్ణ, సుందరి, నరేంద్ర, వినోద్ కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు దేవర మనోహర్, నాయకులు కిషోర్ రాయల్, సురేష్ నాయుడు, రవిచంద్ర, బాలాజీ ప్రసాద్, మహేశ్వరి, భారతి, రానెమ్మ, దనమ్మ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరుటౌన్: రూరల్ మండలంలోని పగడాలపల్లిలో శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 30కుటుంబాలు టీడీపిలో చేరారు. కృష్ణారెడ్డి, వెంకటరత్నమ్మ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తదితరులను మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, చెంచురామయ్య, పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే

బీసీలకు ప్రాధాన్యం: మాధవయ్య

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: టీడీపీతోనే బీసీలకు ప్రాధాన్యత ఉంటుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య పేర్కొన్నారు. గురువారం రూరల్ మండలంలో జయహో బీసీ సమాశాన్ని నిర్వమించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, బాలాజీ, కరుణా యాదవ్, మోహన్, బొబ్బిలి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: బీసీల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తామని టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు వినీల్ అన్నారు. గురువారం మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీలో 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా ప్రజలకు టీడీపీ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్ చౌదరి, ఢిల్లీనాథ్ రెడ్డి, గోపీనాథ్, జీవరత్నం యాదవ్, హరి యాదవ్, వర్ధముని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరి కాలనీలో ఆరని పర్యటన

తిరుపతి(మంగళం): తిరుపతి ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులు టిడిపి అనుబంధ సంఘాల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. శ్రీహరి కాలనీలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధుజ నివాసంలో తిరుపతి పార్లమెంట్ బిసి శాలివాహన అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్, ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును ఆహ్వానించి దుస్సాలువాతో సత్కరించారు.

వలంటరీ వ్యవస్థకు

మేంవ్యతిరేకం కాదు: నరసింహయాదవ్

తిరుపతి(మంగళం): వైసిపి ప్రభు త్వం ఏర్పాటు చేసిన వలంటరీ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని టిడిపి తిరుపతి పార్లమెంటు బాధ్యులు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థపై టీడీపీకి గౌరవం ఉందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి వస్తేనే వారికి సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

సిఆర్ రాజన్ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న సిఆర్ రాజన్‌ని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి గురువారం గజమాలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు.

కమ్యూనికేషన్ సాఫ్ట్

స్కిల్స్‌పై వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో గురువారం కమ్యూనికేషన్ డిజిటల్ స్కిల్స్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ జి.దీపాశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ మీద పట్టు ఉంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దానంతటవే వస్తాయన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి.తవితాతులసి, లలిత కుమారి, పద్మజ, మల్లేశ్వరమ్మ, వజీహభాను, విద్యార్థులు పాల్గొన్నారు.

34మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రాపురం: ప్రాంగణ నియామకాలలో 34మంది సెవెన్ హిల్స్ ఫార్మసీ విద్యార్థులకు సినర్జీ రెమెడీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సినర్జీ రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు జగదీశ్వర్ రెడ్డి, గోపాల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నియామకపు ప్రక్రియ చేపట్టారు. వివిధ కళాశాల నుంచి 100మంది విద్యార్థులు హాజరయ్యారు. నియామకపు ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు వ్రాత, సాంకేతిక, వ్యక్తిత్వ, మౌఖిక పరీక్షలు నిర్వహించి, అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు సినర్జీ రెమెడీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులకు కరస్పాండెంట్ ఎం.సుమలత, కళాశాల బోధన సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా ముగిసిన విరంచి పెస్ట్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న విరంచి పెస్ట్-2024 కార్యక్రమం గురువారం ముగిసింది. ముఖ్య అతిథిగా విసి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటలు, క్రీడల పోటీలలో పాల్గొనడం ద్వారా మానసిక అభివృద్ధి, ఒత్తిడి నివారణ చేయగలమన్నారు. సంస్కృత వర్సిటీ విసి ఆచార్య క్రిష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న ప్రత్యేకమైన కళలను ఈ కార్యక్రమం ద్వారా వెలికితీయవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఆచార్య మల్లికార్జునరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవధానం విశిష్టతను విద్యార్థులు గుర్తించాలి : ఆచార్య కొంపెల్ల

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అవదాన సంఘం-2 కార్యక్రమం సమాపనోత్సవం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం భూతపూర్వ డీన్ ప్రొ.కొంపెల్ల రామసూర్యనారాయణ విచ్చేసి అవధానం యొక్క గొప్పతనం అనే అంశంపైన చక్కటి ఉపన్యాసాన్ని ఇచ్చారు. అవధాన కళ అనేటువంటిది సామాన్య విషయం కాదు అని, ప్రత్యేకించి విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని, స్మరణశక్తిని, సర్జనాత్మకశక్తిని సష్టించేది ఈ యొక్క అవధాన ప్రక్రియని, అటువంటి ప్రక్రియలో అందరూ కూడా చక్కటి ప్రతిభను కనబరచాలనే సంకల్పంతో ఈ మూడు రోజుల పాటు అవగాహన సంఘ-2 కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. అవగాహన సంఘం ముఖ్యులు ప్రొ.సంపదానంద మిశ్ర మాట్లాడుతూ అవధాన సంఘం 2 ద్వారా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇక్కడే తిరుపతిలో నిర్వహించడం జరిగినదని వివరించారు. విసి ఆచార్య జిఎస్సార్ కష్ణమూర్తి మాట్లాడుతూ అవధాన సంఘం-2 కార్యక్రమం ద్వారా మంచి జ్ఞానపటిమను పెంపొందించడానికి, జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి నిర్వహించడం జరిగిందని వివరించారు. కార్యక్రమం ద్వారా ప్రత్యేకించి అవధాన కల భావితరానికి అందించాలనేటువంటి ప్రయాసం విశ్వవిద్యాలయం ద్వారా చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొ.టి.వి. రాఘవాచార్యులు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ, కోఆర్డినేటర్ ప్రొ.సచ్చిదానందమూర్తి, అడిషనల్ కోఆర్డినేటర్స్ డా.వైష్ణవి, డా.ఆర్. లక్ష్మీనారాయణ, నీలాబ్ శర్మ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధి పనులు

- జిల్లా అసిస్టెంట్ పీడీ డాక్టర్ వరప్రసాద్

ప్రజాశక్తి-కోట: పూర్తి పారదర్శకంగా ఉపాధి పనులు చేపట్టాలని ఉపాధి హామీ జిల్లా ఏపీడీ డాక్టర్ వరప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం కోట మండలంలోని తిమ్మినాయుడుపాలెం, వెంకన్న పాలెం పంచాయతీల్లో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అన్ని ప్రాంతాల్లో ఉపాధి పనులను విస్తరింప జేయాలని చెప్పారు. అవినీతి వెలుగుచూస్తే సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి రమణ, అధికారులు ఖలీల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న ఏపీడీ

క్రైం కార్నర్

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి-కోట: అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. గురువారం ఆయన వివరాలను వెల్లడించారు. కోట క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేపడుతుండగా బైక్‌లో అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకొస్తున్న కోటకు చెందిన సుకుమార్, కోటయ్యను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోదాల్లో పోలీసు సిబ్బంది కార్తీక్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టణానికి సమీపంలోని కలకత్తా-చెన్నై జాతీయ రహదారిపై లారీ ఢీకొని యువకుడు దుర్మరణం పాలైయ్యాడు. ఎస్ఐ మనోజ్ కుమార్ వివరాల మేరకు.. పట్టణంలోని పోటుపాలెం కూడలి వద్ద ఈ ప్రమాదం జరిగింది. పోటుపాలెం నుంచి కాలినడకన గూడూరుకు వస్తున్న ఏడుకొండలు(30)ని నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళుతున్న లారీ ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఏడుకొండలు సంఘటనా స్థలంలోనే మృత్యువాతపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

ఆటోను ఢీకొన్న కారు

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణ మెట్ట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలైయ్యారు. వివరాలు ఇలా.. ఉగ్గుమూడి గ్రామానికి చెందిన యోగానంద్, రవి ఆటోలో కారణమెట్టకు బయలుదేరారు. కారణమెట్టకు సమీపంలో శ్రీకాళహస్తి నుంచి చెన్నైకు వెళుతున్న కారు ఆటోను ఢీకొంది. దీంతో యోగానంద్, రవిలకు తీవ్రగాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకటనరసింహులు క్షతగాత్రులను 108ద్వారా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE KADAPA

S.O.P.No. 8/2022

Karumanchi Sulochana, wife of Devapatla Raghava Reddy, Hindu, House wife, aged about 52 years, resident of Door No.21/304, S.F.S. Street, Murugaeshan Compound, adjacent to Janatha Medical Stores, Kadapa City. ...Petitioner

Vs

1. D.Venkata Nagesh, son of Late Devapatla Raghava Reddy, Hindu, aged about 60 years, residing in Door No.78, Plot No.222, Jubilee Hills, Ranga Reddy District, Hyderabad City, Telangana State.
2. M.Sailaja Reddy, wife of Harinath Reddy Late, aged about 58 years, Hindu, residing at Plot No.403, Door No.19-10-99, New Indira Nagar, Tirupati City.
3. Mallu Anjali Reddy, wife of N.Chenna Reddy, Hindu, House wife, aged about 55 years, residing at Plot No.204, Door No.12-2-823-B/3, Siri Residency, Near New Saint Annes College, Ramamurthy Colony, Asif Nagar, Mehdipatnam, Hyderabad City, Telangana State.

...Respondents

NOTICE TO RESPONDENT NO.2

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పిటీషనరు అయిన లేట్ దేవపట్ల రాఘవరెడ్డి గారి భార్య మరియు ఆయన 1వ కుమార్తె అయిన 2వ ప్రతివాదికి తెలపడం ఏమనగా లేట్ రాఘవరెడ్డి గారు తన జీవితకాలంలో వకీలుగా కొనసాగుతు కడపలోను, హైదరాబాద్‌లోను ప్రాక్టీసు చేస్తు తన జీవితకాలం గడిపియున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప బ్రాంచ్ మరియు ఎస్‌బి అకౌంట్ ఇన్ బర్కత్‌పుర బ్రాంచ్ ఆఫ్ హైదరాబాద్‌లోను తన అకౌంట్‌కు గాను పిటీషనరు పేరు నామినిగా పెట్టియున్నారు. ఇందుకు గాను పిటీషనరు తన భర్త యొక్క అకౌంట్‌లోని డబ్బును తన పేరుకు మార్చుకోవడం కొరకు బ్యాంక్ వారు అడిగినటువంటి Succession Certificate కొరకు ఈ S.O.P.ని దాఖలా చేసియున్నారు. ఇందుకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల పైన తెలిపిన కోర్టులో 26-4-2024వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెనని తెలియజేస్తు ఇచ్చిన ప్రకటన.

//By Order of the Court//
S.S.D.RAMA SWAMY, L.L.M.,
Advocate for the Petitioner
Kadapa City. Cell:9849410091.

మహారాజశ్రీ పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 10 of 2021

సి.వెంకటరమణరెడ్డి. ...వాది

Vs

ఆర్.శేషాద్రిరెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

శ్రీ ఆర్.శేషాద్రిరెడ్డి, S/o లేట్‌రెడ్డప్ప రెడ్డి, నివాసము: బొమ్మిరెడ్డిగారిపల్లి, H/o ఊటుపల్లి పోస్ట్, సదుం మండలం, చిత్తూరు జిల్లా, ప్రస్తుత నివాసం: డోర్‌నెం. 20-1-470/57H, కొర్లకుంట, తిరుపతి టౌన్ & అర్బన్ మండలం, తిరుపతి జిల్లా.

యీ దావాలో పరిహారం నిమిత్తం నీ మీద దావా చేసియుండుటవలన స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రత్యుత్తరము చెప్పగలందులకు 03.05.2024 తేదిన 10.30 గంటలకు యీ కోర్టులో హాజరగుటకున్న మరియు ఈ సమనుతో పంపిన ప్లైయింటు కాపినను సరించి ఆ రోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు రిటెన్ స్టేటుమెంట్ ఈ సమను ముట్టిన 30 రోజులలోగా దాఖలు చేయుటకున్న, మరియు ఆరోజున మీరు ఆధారపడనటువంటిన్ని, మీ ఆధీనములో నున్నటువంటిన్నీ మీ ప్రతివాదమునకు గానీ, మినహాయింపు వాదనకు గాని కౌంటర్ క్లైమ్‌గాని, అవసరమైన సమస్త దస్తావేజులు దాఖలు చేయుటకున్నూ, మరియు మీ ఆధీనములో నున్నను, లేకున్నను మీరు మీ ప్రతివాదన మినహాయింపు కౌంటర్ క్లైమ్‌లకు ఆధారపడు సమస్త దస్తావేజుల జాబితాలో మీ రిటెన్ స్టేట్‌మెంటుకు అనుబంధముగా, చేర్చుటకు, ఆదేశించటమైనది. పై చెప్పబడ్డ దినమందు నీవు హాజరుగాకుండా తప్పిపోయే యెడల నీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శ చేసి తీర్మానించటమగునని మీరు తెలుసుకోవలసినది.

//By Order of Court//
ఎమ్.భవానీ శంకర,
న్యాయవాది, పీలేరు.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati

I.A.No. 312/2023, O.S.No. 74/2023

M.Jayachandra ...Petitioner/Plaintiff

V/s

A.Kamalesh ...Respondent/Defendant

NOTICE TO RESPONDENT

A.Kamalesh S/o Late A.Ram Prasad
D.No.3-8-313, Kummaramitta,
Tirupati

Please take notice that the above matter stands posted to 30.04.2024 for your appearance. You may appear before the above Hon'ble court either personally or through Advocate on 30.04.2024 at 10.30 a.m., failing which the matter will be decided in your absence by setting your exparte.

Date of Hearing: 30.04.2024
By order of the court
T.SANKARAIAH
ADVOCATE, TIRUPATI

In The Court of the Additional Senior Civil Judge: Tirupati

O.S.No. 74/2023

M.Jayachandra ...Plaintiff

V/s

A.Kamalesh ...Defendant

NOTICE TO RESPONDENT

A.Kamalesh S/o Late A.Ram Prasad
D.No.3-8-313, Kummaramitta,
Tirupati

Please take notice/summons that the above matter stands posted to 30.04.2024 for your appearance. You may appear before the above Hon'ble court either personally or through Advocate on 30.04.2024 at 10.30 a.m., failing which the matter will be decided in your absence by setting your exparte.

Date of Hearing: 30.04.2024
By order of the court
T.SANKARAIAH
ADVOCATE, TIRUPATI

Before MACT cum III Additional District Judge: Tirupati

MVOP No.190/2016

C.Amaravathi & Others ...Petitioners

V/s

B.Balakrishna & Others .Respondents

NOTICE TO RESPONDENT NO.4 & 5

R4) B.Suseela W/o B.Subramanyam
R5) B.Roja D/o B.Subramanyam
Both are residing at Muthyalamma gudi Street, B.C.Colony, Bhakarapeta, Tirupati Dist.

Please take notice that the above matter stands posted to 19.04.2024 for your appearance. You may appear before the above Hon'ble court either personally or through Advocate on 19.04.2024 at 10.30 a.m., failing which the matter will be decided in your absence by setting your exparte.

Date of Hearing: 19.04.2024
By order of the court
T.SANKARAIAH
ADVOCATE, TIRUPATI